# ఫిఫ్టీ-ఫిఫ్టీ

◆ మోర్తల ప్రభాకర్ రెడ్డి ◆

పాచి మొహంతోటే కాఫీ తాగడం బసవరాజుకున్న చాలా పెద్ద అలవాట్లలో ఒకటి.

ఆరోజు కూడా కాఫీ అని అరిచాడు. కళ్ళు సగం తెరచి. 'టిఫిన్' అని దుప్పటి ముసుగు తీయకుండానే మూలిగింది రాజ్యం.

ఓ క్షణం తృళ్ళిపడి విసురుగా భార్య దుప్పటి లాగేసాడు. "ఏమే కొరివి దయ్యం! నువ్వింకా లేవలేదూ... పైగా టిఫిన్ అని ఆర్డర్లేస్తున్నావ్"

రాజ్యం బసవరాజుని రెట్టింపు విసురుగా మంచం మీంచి కిందికి నెట్టి, అతను భుజం నెప్పెట్టి బాధగా మూలుగుతున్నా లెక్క చేయకుండా నువ్వు ఎందుకు లేవలేదు... నేనే అన్నీ చెయ్యాలని రూలా... నువ్వు కాఫీ చెయ్యి.... నేను టిఫిన్ చేస్తాను. లేకపోతే రెండు కాన్సిల్ అంది కోపంగా. వాళ్ళకి ఇద్దరు పిల్లలు. అబ్బాయి శివరామరాజు ఐదో క్లాసు. కూతురు రాజేశ్వరి మూడో క్లాసు.

ఇవ్వాళ పనిమనిషి రాదు. అంది కర్ఫ్యూ ఎనౌన్స్‌మెంట్‌లాంటిది చేస్తూ...

బసవరాజు షాక్ కొట్టినట్టు రెండగలు ఎగిరిపడ్డాడు. తన కర్తవ్యం ఏమిటో తెలుసండీ ఆశ చావక ఈ ఒక పూటకి 'నువ్వే ఎలాగో సర్దుకో' అన్నాడు కాస్త సౌమ్యంగా. "అదేదో నువ్వే చెయ్ అసలే నాకు తలనొప్పిగా వుంది" తీక్షణంగా చూసి అంతలోనే కనికరించినట్టు అంట్లు, ఇల్లు శుభ్రం పని నువ్ తీసుకో బట్టలు నే నుతుకుతాన్లే అంది.

బసవరాజు అయిష్టంగానే ఒప్పుకుని పనిలో పడ్డాడు. మరో గంట పాటు పని చేస్తూ ఉండిపోయారు.

దాంతో పిల్లలిద్దరూ తెంపలేసుకుని క్వార్టర్లీ పరీక్షల్లో ఫెయిల్ కావడానికి తమ వంతు కృషి చేయసాగారు.

ఉల్లిగడ్డలు కోయ్ కూరలోకి అంటూ దాదాపు కిలో గడ్డలూ, కత్తిపీట బసవరాజు కాళ్ళదగ్గర పడేసింది. కీ ఇచ్చినట్టు వెంటనే బసవరాజు ఆపనిలో పడ్డాడు. ఏకధాటిగా ఘాటుకి కంట తడిపెడుతూ ఆ తర్వాత క్యాబేజీ, పచ్చి మిరపకాయలు, ఆలుగడ్డల చెక్కు తియ్యడం, సాంబార్ కోసం మిక్సీలో పొడి హెడ్ కుక్ కి చెంచాగాడిలా కాసేపు ఆ పాత్రలో జీవించాడు. పది నిమిషాలు తక్కువ తొమ్మిదికి పిల్లల్ని బడికి పంపారు.

ఇవ్వాళైనా స్కూటర్ మీద మా ఆఫీసు దగ్గర దింపుతావా లేదా అంది పౌడరు పులుముకుంటూ. నేను దించను కసిగా అన్నాడు బసవరాజు సెంట్ బాటిల్ సగం ఖాళీ చేస్తూ.

నీ యిష్టం . రెండురోజులు బస్‌లో వెళ్ళినందుకు అప్పుడే ఇద్దరు రౌడీ వెధవలు బస్‌స్టాప్‌లో నాకోసం కాపుకాస్తున్నారు. మరో రెండు రోజుల్లో ప్రేమలేఖ రాయడమో, ఏకంగా ఇంటికే రావడమో ఖాయం అంది పవిట సరిచేసుకుంటూ.

బసవరాజు అదిరిపడ్డాడు. అమ్మ రాక్షసి. ఎంత తెలివిగా దెబ్బ కొట్టాలని చూస్తోందో అనుకుని అంతలోనే పదేళ్ళ క్రితం తను ఆమెని బస్‌స్టాప్‌లో చూసే ప్రేమించి యిందాక ఆమె చెప్పినవన్నీ చేసిన విషయం గుర్తొచ్చి గిల్టీగా ఫీలై "ఆహా వాళ్ళకేం పనీపాట లేదు కాబోలు. అప్పలమ్మల వెంట బడ్డం తప్ప. శూర్పణఖ చెల్లెల్లా ఉన్నావ్. అసలు వాళ్ళు వెంట బడ్డానికి అది గుండా... యినుప గుండా... ఒకవేళ పడ్డారంటే వాళ్ళు ఖచ్చితంగా ఆడదైతే చాలనుకునే గులవెధవలో... మైండ్ లేని పిచ్చి వెధవలో..." అంటుండగా.

"అలాగేం నేను మంచిదాన్ని కాబట్టి ఇలా ఉన్నాను. నేను తలచుకుంటే కనీసం ఓ చిరునవ్వు నాది కాదనుకుంటే చాలు. వందమంది క్యూలో నిలబడతారు ఇంటి ముందు. బజార్లో ఆఫీసులో అంటూ ఆఖరిగా బాత్‌రూం కూడా చేర్చింది లిస్టులో అప్పటికే మొగుడి ఎగతాళి వల్ల వచ్చిన కోపం తగ్గక "అక్కడికి తమరేదో అపర మన్మథులైనట్టు.... నిన్ను చూసాకే చాలా మంది అమ్మాయిలు పెళ్ళంటే విరక్తిపుట్టి ఎండ్రిన్ తాగి చచ్చారని మీ మేనమామ కూతురు చెప్పింది ఓసారి. నేనప్పుడు సరిగ్గా చూసుంటే ఈ పీడా ఉండేది కాదు అని లోలోపల హాయిగా నవ్వుకుంది.

సాయంత్రం సరిగ్గా ఇద్దరూ ఆరయ్యేసరికి కూరల మార్కెట్‌లో ఉన్నారు. ఆలుగడ్డలు తీసుకో బసవరాజు ఆజ్ఞ జారీ చేసాడు. రాజ్యం అతనివైపు

◆◆◆

ఓ చిర్నవ్వు నాది కాదనుకుంటే చాలు, వంద మంది క్యూలో నిలబడతారు.

◆◆◆



# పిల్లలిద్దరూ క్వార్టర్లీ పరీక్షల్లో ఫెయిల్ కావడానికి తమవంతు కృషి చేస్తున్నారు.

ఇంటికొచ్చేసరికి జగన్నాథం, జానకమ్మ కనిపించారు. వాళ్ళు రాజ్యానికి చాలా దగ్గర బంధువులు. రాజ్యం గుండెల్లో రాయి పడింది జరగబోయేది తలచుకుని.

అలా వాళ్ళని చూడగానే బసవరాజుకి ఫస్ట్‌నైట్ అంత ఉత్సాహం, సంతోషం కలిగాయి. ఎప్పుడొచ్చారు అంతా కులాసానే అని పలకరించి కూరల సంచి రాజ్యానికి యిచ్చాడు.


బట్టలు మార్చుకుని వొచ్చి రాజ్యం వెంటనే కాఫీ పంపించు అని స్టైయిల్ గా ఆర్డరిచ్చాడు.

'అలాగే' పళ్ళ బిగువన అని లోపలికి రమ్మని బసవరాజుకి సైగ చేసింది. వచ్చిన వాళ్ళకి కాఫీ ఇవ్వాలని యింకా ఏమేమి చెయ్యాలో తెలుసు. వాళ్ళున్నారు కదా అని ఊరుకున్నాను. అది అవకాశంగా తీసుకుని రెచ్చిపోయావంటే మాత్రం బాగుండదు.. గుర్తుపెట్టుకో...

బసవరాజుకి తిక్కరేగి ఏవిటీ టిఫిన్ కూడా చేస్తావా. అలాగే అని వరండాలో కూర్చున్న పుణ్య దంపతులకు వినబడేట్టు అరిచాడు. రాజ్యం కోపంతో కాఫీ పౌడర్ డబ్బా తన మీదికి విసిరేయబోవడంతో గమనించి ఒక్క ఉదుటున బయట పడ్డాడు.

ఎందుకు బాబూ అమ్మాయికి అనవసరపు శ్రమ. మా పెద్దదానికి పెళ్ళి అంటూ శుభలేఖ అందించాడు జగన్నాథం. జానకి రాజ్యాన్ని పలకరించడానికి వంటింట్లోకి వెళ్ళింది.

నాన్నా... ఈ లెక్క ఎలా చెయ్యాలో తెలీడం లేదు అని శివ నాన్నాడు. వెంటనే బసవరాజు అలవాటు చొప్పున ఇస్సు ఇస్సు మన బోయి తనవైపే చూస్తున్న జగన్నాథంని చూసి పళ్ళికిలించి ఏ లెక్క బాబూ అని కొడుకు ప్రక్కనే కూర్చుని పావుగంట తంటాలుపడి సగం కరెక్టుగా చేసాడు [illegible] ఓ సారి తొంగి చూసి తిరగమోత



తీక్షణంగా చూసి అలాగే అయితే చామ దుంపలు కూడా తీసుకుందాం'' అంది .

అలా పోటీలు పడి ఇద్దరు కసి తీర్చుకుంటూ, రాజీపడుతూ కూరలు కొని ఇంటికొచ్చిపడ్డారు. దారి పొడువునా తిట్టుకుంటూ.

శబ్దంతో పోటీ పడేట్టు నవ్వడం వినిపించి బసవరాజు లోలోపలే కుమిలిపోయాడు. కాసేపటికి బసవరాజు లెక్క అతి కష్టం మీద పూర్తి చేసి శివకు అర్థం కాకుండా వివరంగా చెప్పి మళ్ళీ వచ్చి కూర్చున్నాడు.

మాకు బంధువులంటే ప్రాణం. రాకరాక వచ్చారు. ఓ వారం అయినా వుండండి అని జగన్నాథాన్ని బతిమాలసాగాడు. వాళ్ళు నిజంగా ఉంటే వారం రోజులు తను వీరవిహారం చేసి కసంతా తీర్చుకోవచ్చని ఆశపడుతూ.

కుదర్దోయ్ పెళ్ళి కూడా చాలా దగ్గర్లో వుంది. లేకపోతే తప్పకుండా ఉండేవాళ్ళం. ఈ రోజుల్లో చుట్టాలంటే నీ అంత అభిమానం ఆదరణ చూపేవాళ్ళని నేనింత వరకూ చూడ్లేదోయ్ అని మరో సర్టిఫికేట్ యిచ్చాడు జగన్నాథం. బసవరాజుకి చాలా సంతోషంగా ఉంది పోనీ కనీసం ఈ పూట భోజనం అయినా చేసి తీరాలి. అందుకు కూడా మీరు ఒప్పుకోకపోతే మా రాజ్యం మీద ఒట్టే అన్నాడు. జగన్నాథం అయిష్టంగానే ఒప్పుకున్నాడు.

చాలా రోజుల తర్వాత బసవరాజు సంతోషంగా బ్రేక్ డాన్స్ చేసాడు అతిథులకి కనిపించకుండా.

భోజనం చేస్తున్నంత సేపూ రాజ్యాన్ని ఏమిటీ కూర ఇలా చేసావ్. సాంబార్ యిలాగేనే చేసేది. కాస్త శ్రద్ధ తీసుకోవచ్చుగా. సర్లే అంటూ ఏదో నెపంతో దెప్పుతూనే ఉన్నాడు.

అతిథుల్ని అలా సాగనంపారో లేదో బసవరాజు ఫ్రెండ్ రామ్మూర్తి ప్రత్యక్షమయ్యాడు. బసవరాజు ఊపిరి పీల్చడం మర్చిపోయాడు.

గత రెండు గంటలుగా మొగుడ్ని ఎలా దెబ్బకొట్టాలా అని సతమతమౌతున్న రాజ్యం రామ్మూర్తిని చూడగానే కళ్ళు చపాతీలంత చేసుకుంది. లోలోపలే ఆనందిస్తూ.

ఒరేయ్ రాజు... అర్జెంటుగా నాకు రెండొందలు అప్పిచ్చుకో అన్నాడు రామ్మూర్తి ప్రారంభంగా.

నా దగ్గర లేదురా అంటూ నాన్చాడు బసవరాజు. నాకదంతా తెలీదు. దేనికైనా 'నో' అని వినడం నాకు అలవాటు లేదు. మీ ఆవిడ్ని అడుగు. పోనీ నన్నడగమంటావా అంటూ చక్కగా వంటింట్లోకి వెళ్ళబోయాడు.

యిక తప్పదని బసవరాజు పిల్లిలా, వంటగదిలోకి వెళ్ళి మా వాడికి డబ్బు అవసరం వచ్చింది నా దగ్గర లేదు. అంటూ ఎంతో సౌమ్యంగా అడిగాడు నాకు వేరే పనేం లేదా. డబ్బేమైనా చెట్లకు కాస్తోందా. ప్రతివాడూ అడగ్గానే తపీమని యివ్వడానికి రామ్మూర్తికి వినబడేలా మొదట అరుద్దామనుకుంది. కాని ఎంతైనా భర్త కదా అని కనికరించి ఆ మాటే చికాగ్గా మెల్లగా చెప్పింది. బసవరాజు ఆమె రెండు చేతులు పట్టుకుని గద్గద స్వరంతో ఈ ఒక్కసారి నా పరువుకాపాడు. వాడు జిడ్డుగాడు. బుద్ధి గడ్డితిని ప్రొద్దుటే చూస్తాలే అన్నాను. యివ్వడివ్వక పోతే నా పరువు తీస్తాడు వాడు. ఏడ్వడానికి సిద్ధమయ్యాడు బసవరాజు. రాజ్యానికి భలేగా వుంది. పోన్లే అని డబ్బు తెచ్చి యిచ్చింది.

◆◆◆

**బంధువులను చూడగానే బసవరాజు కి ఫస్ట్‌నైట్ అంత ఉత్సాహంగా వుంది.**

◆◆◆

రాత్రి పది దాటింది. బెడ్ రూంలో బెడ్‌లైట్ వెలుగుతోంది. బసవరాజు ఛాతీ మీద తల ఆన్చి అతని జుట్టులోకి వేళ్ళు దూర్చి క్రాఫ్ చెరిపేస్తూ నన్ను క్షమించు రాజు. అనవసరంగా ప్రొద్దుట్నుంచి నిన్ను బాధపెట్టాను అంది పశ్చాత్తాపంతో. బసవరాజు ఆమెని మరింత దగ్గరకి లాక్కుని ఛ! పాపం నీ తప్పేముంది. అసలు తప్పంతా నాదే. నువ్వు దేవతవి కాబట్టి నాతో వేగగలుగుతున్నావ్. నువ్వే నన్ను క్షమించు రాజ్యం అన్నాడు. నువ్వెంత మంచివాడివి. నీలాంటి వాడు నా భర్త కావడం నా అదృష్టం! అంటూ పొగడ్తల పురాణం మొదలెట్టబోయిన భార్యని మాట్లాడనీకుండా తన పెదవులతో అడ్డుకున్నాడు. అన్యోన్య దాంపత్యానికి డెఫినేషన్‌లా ఉన్నారు యిద్దరూ ఆ సమయంలో.

రాత్రి గడచి తప్పన సరిగా తెల్లారింది. ఏమే మొద్దు నువ్వింకా పడుకునే ఉన్నావా. మొగుడికి కాఫీ యివ్వాలనే ఆలోచన కూడా నీకు తోచదా. అసలు నువ్వు ఆడదానివేనా. కల్లు తాగిన కోతిలా ఉన్నాడు బసవరాజు.

మరో మాట మాట్లాడావంటే మర్యాదక్కడు. నేను కాఫీ గీఫీ చెయ్యను. ఏం చేస్తావ్. అసలు నా ఖర్మ కొద్దీ దొరికారు. రాజ్యం పూనకం వచ్చిన దాన్లా ఎదురు దాడి మొదలెట్టింది. ఆ తర్వాత షరా మామూలే. ●


## 2 గంటల్లో ప్రభావాన్ని చూపే శక్తివంతమైన అద్భుత ఉంగరం

మీరిక నిరుత్సాహపడనవసరం లేదు. గ్రహాలననుసరించి తగిన బలవత్తర శుభముహూర్తంలో తయారుచేయబడిన ఈ ఉంగరాన్ని ధరించినా లేదా చెంత ఉంచుకున్నా వారెంతటి పాషాణ హృదయులైన వ్యక్తి అయినా మీ వశులవుతారు. పరీక్షల్లో నెగ్గుతారు. వ్యాపారంలో లాభం, కోర్టు కేసుల్లో విజయం, ఇష్టానుసారం వివాహం, సంతానప్రాప్తి, ఉద్యోగంలో ఉన్నతి మొదలైనవి సిద్ధిస్తాయి. మరియు అన్నిరకాల సమస్యల నుండి విముక్తులవుతారు. సర్వదా మేలు జరుగుతుంది. అష్టధాతువులతో తయారుచేయబడిన ప్రత్యేక తాంత్రిక ఉంగరం ఖరీదు రూ. 31/- మీ పేరు మరియు రాశిఫలాన్ని అనుసరించి తయారుచేయబడే, 2 గంటల్లోగా ప్రభావాన్ని చూపే అద్భుత సిల్వరీ సికంద్రీ ఉంగరం ఖరీదు రూ. 101/- ప్యాకింగ్ మరియు పోస్టేజి చార్జీలు అదనం. ఆకర్షణీయమైన ఉంగరం రూ. 251/ Spl. power full ring of Diamond-475/- గమనిక: ఫలితం లేనట్లయితే రెట్టింపు ధర చెల్లించబడుతుంది. ఇది మోసమని నిరూపించిన వారికి రు. 11001/- బహుమతి ఇవ్వబడుతుంది. ఒకసారి పరీక్షించి చూడండి. వాస్తవం మీకే తెలుస్తుంది. ప్రత్యేక శక్తివంతమైన బంగారు ఉంగరం రూ. 275/ లు. విపిపి ద్వారా తెప్పించుకునే చిరునామా: It is suitable ring of your success work & aim with 100% guarantee your cost will be refunded if it has no effect.

**Add: TIRUPATI ASHRAM. K-51**
**P.O. LAL BIGHA (GAYA)**